ChimataMusic.com

# నీ పిలుపే ప్రభాత సంగీతం..

**చిత్రం: సుబ్బారావుకి కోపం వచ్చింది (1981)**

**పాడినవారు: S P బాలు, P సుశీల**

**గీతరచయిత: C నారాయణ రెడ్డి**

**సంగీతం: సత్యం**

---

**పల్లవి:**

నీ పిలుపే.. ప్రభాత సంగీతం..

నీ వలపే మధుమాసం..

నీ హృదయం రసనిలయం..

నీ పిలుపే.. ప్రభాత సంగీతం..

నీ వలపే మధుమాసం..

నీ హృదయం రసనిలయం..

నీ హృదయం రసనిలయం..

**చరణం 1:**

ఊహలు పలికే ఉత్పలమాలలు.. ఆ ఆ ఆ ఆ..

భావనలొలికే చంపకమాలలు..

నీ జడలోనా నిత్యం ముడిచి..

నీ అడుగులపైన కానుక చేసి..

కొలిచే నీ కవిరాజునై..

నిలిచేనా!! కొలిచేనా!!

నీ పిలుపే.. ప్రభాత సంగీతం..

నీ వలపే మధుమాసం..

నీ హృదయం రసనిలయం..

## చరణం 2:

నందనవనమే పందిరి చేసి.. ఆ ఆ ఆ ఆ..

పరువం నురగల పానుపు వేసి..

మలయసమీరం వీవెన వీచి..

రసమయలోకం అంచులు చూచి..

కలిసే నీ సురభామనై..

మురిసేనా!! మెరిసేనా!!

నీ పిలుపే.. ప్రభాత సంగీతం..

నీ వలపే మధుమాసం..

నీ హృదయం రసనిలయం..

నీ హృదయం రసనిలయం..

హ ఆ ఆ.. ఆ ఆ ఆ..

ఆ ఆ ఆ.. ఆ ఆ ఆ..